aglasem.com

FOR AP CLASS 10 PREPARATION

AP SSC Model Paper 2027 Telugu (Composite) First Language Paper I - Model Paper 2

EXAM	YEAR	TYPE	SUBJECT
AP Class 10	2027	Sample Paper	Telugu

BLUE PRINT & MODEL PAPERS OF SSC PUBLIC EXAMINATIONS FOR THE ACADEMIC YEAR 2026-27
BY THE DIRECTOR OF GOVERNMENT EXAMINATIONS (SSC BOARD), A.P.

03T

MODEL PAPER-II
TELUGU, Paper - I
COMPOSITE COURSE - FIRST LANGUAGE

సమయం : 3 గం. 15 ని॥ **గరిష్ఠ మార్కులు : 70**

సూచనలు :

1. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.
2. ప్రశ్న పత్రం చదువుకోవడానికి *15* ని.లు, జవాబులు రాయడానికి *గం॥ 3.00* సమయం ఉంటుంది.
3. ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4. భాషాంశాలకు సంబంధించిన జవాబులను వరుసక్రమంలో ఒకేచోట రాయాలి.

విభాగం - I (20 మార్కులు)

1. ఈ కింది పద్యాలలో ఏదైనా ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. **1 × 8 = 8 మా.**

పలుచని నీచమానవుఁడు పాటిఁ దలంపక నిష్ఠురోక్తులం

బలుకుచునుండుఁగాని మతిభాసురుఁడైన గుణ ప్రపూర్ణుఁ డ

ప్పలుకులఁ బల్కఁబోవఁడు నిబద్ధిగ నెట్లన వెల్తికుండ దాఁ

దొలఁకుచు నుండుఁగాని మఱి దొల్కునె నిండుఘటంబు భాస్కరా !

(లేదా)

యూరపు దేశ మెక్క డల హూణకిరాటపులిందు లేడ ? యా

ఘోరణంబునం దరులఁ గూల్చి జయధ్వజ మెత్తినట్టి మా

భారతవీరయోధు లొక పాటె నిరంకుశ శాసనాగ్ని సం

స్కారముచేసినారు; సిత జాతికి నీతియటంచు నున్నదే.

2. కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు వాక్య రూపంలో జవాబులు రాయండి. 4 × 2 = 8 మా.

కాలం గడిచింది. నెలలు నిండాయి. లేబర్ రూము నుంచి స్ట్రెచర్ సాయంతో వార్డుకు తరలిస్తున్నారు. నన్ను ఉదయం తొమ్మిది గంటలు సమయమది. వెచ్చని సూర్యకిరణం జాలిగా చెంపల్ని నిమురుతోంది. ప్రసవయాతన ముగిసి వార్డులో చేర్చిన పదినిమిషాలకు బిడ్డను తెచ్చి పక్కనే పడుకోబెట్టారు. నా ప్రక్కన మరొక ప్రాణి. ఈ ప్రపంచంలోకి వచ్చి ఇంకా పదినిమిషాలు కూడా కాలేదు. బిడ్డస్పర్శ వెచ్చగా శరీరానికి తగులుతూ వుంటే తగిలినంతమేరా శరీరం వీణలా మారి రాగలీనమవుతుంది. పుట్టిన బిడ్డ గురించి డాక్టర్ నా చెవి దగ్గర గుసగుసలాడింది. స్వర్గలోకిం నుండి నా ద్వారా భూమి మీదికి షికారుకు వచ్చిన దేవదూత ఆడ అయితేనేం, మగ అయితేనేం ? బిడ్డను దగ్గరకు జరుపుకొని తలపైకెత్తి దాని ముఖంలోకి చూశాను నిద్ర నటిస్తుంది.

ప్రశ్నలు :

అ) వెచ్చని సూర్యకిరణం ఏమి చేస్తోంది ?

ఆ) బిడ్డ స్పర్శను తల్లి ఏ విధంగా భావించింది ?

ఇ) పుట్టిన బిడ్డ గురించి డాక్టర్ చెప్పిన తరువాత తల్లి ఏమని భావించింది ?

ఈ) పై గద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

3. కింది వాక్యాలను చదవండి. కథానుగుణంగా ఆ వాక్యాలు ఏ కాండకు సంబంధించినవో గుర్తించి, ఆ కాండల పేర్లు రాయండి. 4 × 1 = 4 మా.

అ) శ్రీరామ సుగ్రీవులు కిష్కింధలో అగ్నిసాక్షిగా మిత్రులయ్యారు.

ఆ) హనుమంతుడు లంకలో ప్రవేశించి సుందరమైన అశోకవనాన్ని ధ్వంసం చేశాడు.

ఇ) యుద్ధభూమిలో రామ రావణులు భీకరంగా యుద్ధం చేశారు.

ఈ) శ్రీరామ పట్టాభిషేకం కోసం అయోధ్య తనను తాను అలకరించుకుంది.

aglasem.com For more Question Papers, Sample Papers, Notes & Syllabus visit aglasem.com

విభాగం - II (36 మార్కులు)

అ) కింది లఘు ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి. **3 × 4 = 12 మా.**

4. నేతల ప్రతాప్ కుమార్ గురించి కవిపరిచయం రాయండి.

5. "నాటకం" ప్రక్రియను వివరించండి.

6. హనుమంతుని పాత్రస్వభావాన్ని వివరించండి.

ఆ) ఈ కింది వ్యాసరూప ప్రశ్నలకు 10 వాక్యాలలో మించకుండా జవాబులు రాయండి. **3 × 8 = 24 మా.**

7. వృద్ధాశ్రమాలు పెరిగిపోతున్న నేటిరోజుల్లో వాటిని నివారించడానికి నీవేమి చేస్తావు ?

(లేదా)

యుద్ధాలను నివారించడానికి, శాంతిని నెలకొల్పడానికి ఏం చేయాలి ?

8. సీతారామ కళ్యాణాన్ని వివరించండి.

(లేదా)

శ్రీరాముని వనవాసానికి గల కారణాలను వివరించండి.

9. మీ పాఠశాల విద్యార్థికి వక్తృత్వ పోటీలో జిల్లాస్థాయి బహుమతి వచ్చింది. అతనిని అభినందిస్తూ అభినందన పత్రం రాయండి.

(లేదా)

మీ పాఠశాలలో జరిగే భాషోత్సవాలకు ప్రముఖ కవి వచ్చారు. తెలుగు కవుల గురించి తెలుసుకోవడానికి ప్రశ్నావళి తయారుచేయండి.

విభాగం - III (14 మార్కులు)

అ) కింది అతిలఘు సమాధాన ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులు రాయండి. **7 × 1 = 7 మా.**

10. వాంఛలను అదుపులో ఉండాలి. (గీత గీసిన పదానికి అర్థం రాయండి.)

11. స్వభావం చేత ఐశ్వర్యం గలవాడు. (అనే వ్యుత్పత్త్యర్థం గల పదాన్ని రాయండి.)

12. గురువును గౌరవించాలి. (గీత గీసిన పదానికి రెండు పర్యాయపదాలను రాయండి.)

13. నేడు బంగారం ధర పెరిగిపోయింది. (గీత గీసిన పదానికి రెండు నానార్థ పదాలు రాయండి.)

aglasem.com For more Question Papers, Sample Papers, Notes & Syllabus visit aglasem.com

14. రాత్రి నేను సినిమా చూశాను. (గీత గీసిన పదానికి సరియైన వికృతి పదం రాయండి.)

15. తుఫాను ముప్పు తప్పడంతో రైతులంతా ఊపిరి పీల్చుకున్నారు. – ఈ వాక్యంలోని జాతీయాన్ని గుర్తించండి.

16. సానబట్టు – ఈ పదాన్ని ఉపయోగించి అర్థవంతమైన సొంతవాక్యం రాయండి.

ఆ) కింది ప్రశ్నలకు వాటి కింద ఇచ్చిన వాటిలో సరియైన జవాబును సూచించే పదాన్ని గుర్తించి రాయండి. **7 × 1 = 7 మా.**

17. మా నూతిలో నీళ్ళు పాతాళానికి చేరాయి. – ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి రాయండి.

అ) అతిశయోక్తి అలంకారం
ఆ) రూపక అలంకారం
ఇ) దృష్టాంత అలంకారం
ఈ) స్వభావోక్తి అలంకారం

18. 'రౌలటు' – ఇది ఏ గణమో గుర్తించి రాయండి.

అ) 'జ' గణం ఆ) 'భ' గణం ఇ) 'ర' గణం ఈ) 'య' గణం

19. తల్లిదండ్రులు అత్యంత పూజనీయులు. – గీత గీసిన పదానికి సంధి పేరును గుర్తించి రాయండి.

అ) గుణ సంధి ఆ) యణాదేశసంధి ఇ) సవర్ణదీర్ఘ సంధి ఈ) ఇకార సంధి

20. నేను హిందీలో రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడగలను – గీత గీసిన పదానికి సమాసం పేరును గుర్తించి రాయండి.

అ) ద్వంద్వ సమాసం
ఆ) రూపక సమాసం
ఇ) ద్విగు సమాసం
ఈ) షష్ఠీ తత్పురుష సమాసం

21. ఈ క్రింది వానిలో వ్యతిరేకార్థక క్రియను గుర్తించి రాయండి.

అ) విని ఆ) వింటూ ఇ) వినక ఈ) వింటే

22. మీకు శుభం కలుగుగాక ! – ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించి రాయండి.

అ) ప్రశ్నార్థక వాక్యం
ఆ) ఆశ్చర్యార్థక వాక్యం
ఇ) ఆశీరార్థక వాక్యం
ఈ) నిషేధార్థక వాక్యం

23. పిల్లలూ అల్లరి చేయవద్దు.

అ) నిషేధార్థక వాక్యం
ఆ) ప్రశ్నార్థక వాక్యం
ఇ) విధ్యర్థక వాక్యం
ఈ) ఆశ్చర్యార్థక వాక్యం